APTEL/2009/29308

స్నేహిత
# ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

03-06-2026
బుధవారం
హైదరాబాద్
సంపుటి: 17 । సంచిక: 219
పేజీలు: 04 । వెల: 5/-
ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్

FOLLOW:
https://epaper.expresstelugudaily.com




## సీబీఎస్ఈ నూతన చీఫ్‌గా ప్రశాంత్ సీతారామ్





## సంక్షేమం, అభివృద్ధికి

# సమ ప్రాధాన్యం

### తెలంగాణ విజన్2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నాం

### ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం

### రైతులను వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతాం

- ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశాం
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నాం
- రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది
- కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం
- మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నాం
- మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చాం
- 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం
- అత్యంత పారదర్శకంగా 67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాం
- పేదలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్‌కార్డులను ఇచ్చాం:సీఎం రేవంత్ రెడ్డి

2

‘పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది’ అని కాళోజీ అన్నారు. కాళోజీ స్ఫూర్తితో.. అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రహితం కోసం పని చేస్తున్నాం. మాది ప్రజలు ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వం. గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతమయ్యాం. తెలంగాణ విజన్ - 2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన ప్రసంగించారు.

- అబద్ధాలతో కూడిన విష ప్రచారాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది
- అడ్డదారిలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణను 25 ఏళ్ల వెనక్కి నెట్టింది
- రేవంత్‌రెడ్డి వర్ణించిన విస్తరిలాంటి రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా చేస్తున్నారు
- 30 నెలల్లో తెలంగాణను అన్ని రంగాల్లో కుప్పకూల్చింది
- కాంగ్రెస్ పాలనలో మోసపోని వర్గం అంటూ ఏదీ లేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




## పుష్కర తెలంగాణ ముష్కరుల
# చేతిలోకి వెళ్లింది

## అవినీతి కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాలి

- వికసిత భారత్‌లో తెలంగాణను భాగస్వామ్యం చేసేందుకు ఎంతో కృషి చేస్తున్నాం
- రాష్ట్రాన్ని కొందరు ఏటీఎం లాగా మార్చుకుని, కాంగ్రెస్ జేబులు నింపుతున్నారు
- దీనిని ఆపేందుకు భవిష్యత్తులో బీజేపీ కార్యకర్తలంతా కలసి పోరాడుతాం
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్
- రేవంత్ రెడ్డి లంగాణ ప్రభుత్వాన్ని రియల్ ఎస్టేట్‌కు అడ్డాగా మార్చారు: కిషన్ రెడ్డి
- తెలంగాణ ఏర్పాట్లులో సుష్మా స్వరాజ్ పాత్ర మరువలేనిది
- బీజేపీ అధ్యక్షులు రాంచందర్‌రావు






## తెలంగాణలో పకడ్బందీగా ఎస్ఐఆర్
# మూడో దశ ప్రక్రియ

- రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 68.30శాతం మ్యాపింగ్ పూర్తయింది
- గణన ఫారాలను నింపేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలి
- అధికారిక పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో గణన ఫారాల సమర్పణను విస్తృతంగా ప్రచారం చేయాలి
- ‘బుక్ ఎ కాల్’ సదుపాయాన్ని కూడా ప్రజలకు తెలియజేయాలి
- క్రమం తప్పకుండా అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి
- బూత్ లెవల్ ఏజెంట్లను (బీఎల్ఏ) ఎస్ఐఆర్ ప్రక్రియలో చురుకుగా భాగస్వాములను చేయాలి : సీఈఓ సుదర్శన్ రెడ్డి

2

## వినూత్న ఈ - వేలం విధానంతో
# ఖరీఫ్ మొక్కజొన్న విక్రయం

- తద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.202.56 కోట్లు ఆదా అయింది
- నిల్వ ఉన్న ఖరీఫ్ మొక్కజొన్నను ఒక నెలలోపు పూర్తిగా లిఫ్ట్ చేసి గోదాములను ఖాళీ చేయాలి
- రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించాలనేదే సంకల్పం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



2

## జనసేన పార్టీకి
# చుక్కెదురు

హౌస్‌మోషన్ పిటిషన్‌ను తిరస్కరించిన హైకోర్టు




## 290 పోస్టులకు
# టీజీపీఎస్సీ నోటిఫికేషన్

- పూర్తి నోటిఫికేషన్లను అధికారిక వెబ్‌సైట్‌లో చూడొచ్చు
- టీజీపీఎస్సీ కార్యదర్శి ఎం.హరిత

2



# నా తెలంగాణ కోటి రత్నాల వీణ

- అమరవీరుల త్యాగాల ఫలితం తెలంగాణ
- చాకలి పల్లి గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేఖర్,నిర్సబ్ తండా సర్పంచ్ నారాయణ

**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండల పరిధిలోని చాకలపల్లి గ్రామంలో రాజీవ్ గాంధీ చౌక్ దగ్గర తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ పథకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ మాట్లాడుతూ..జూన్ 2 తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే మహోన్నతమైన రోజు, ఎన్నో దశాబ్దాల కల, లక్షలాది మంది ప్రజల ఆకాంక్ష, వేలాది మంది ఉద్యమకారుల పోరాట ఫలితంగా 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించింది.ఈ రోజు కేవలం ఒక రాష్ట్ర ఏర్పాటు రోజు మాత్రమే కాదు,తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం,స్వాభిమానం, స్వీయ పాలన సాధించిన విజయ దినం.

**అమరవీరుల త్యాగాల ఫలితం తెలంగాణ**

తెలంగాణ కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి. విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో భాగస్వాములై తెలంగాణ సాధనకు అహర్నిశలు కృషి చేశారు. వారి త్యాగాలు,పోరాట స్ఫూర్తి నేటి తెలంగాణకు బలమైన పునాది.

**అభివృద్ధి వైపు తెలంగాణ ప్రస్థానం**

రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ వ్యవసాయం, విద్య, వైద్యం, ఐటీ, పరిశ్రమలు, మౌలిక వసతుల రంగాల్లో విశేష పురోగతి సాధిస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాల వరకు అభివృద్ధి ఫలాలు చేరేలా రాష్ట్రం ముందుకు సాగుతోంది.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, భాషా వైభవం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోంది.

**ఐక్యతతో మరింత ప్రగతికి**

మన తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి. సమాజ అభివృద్ధి, యువత భవిష్యత్తు, రైతుల సంక్షేమం, మహిళల సాధికారత కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలి. ఐక్యతే తెలంగాణ బలం ,అభివృద్ధే తెలంగాణ లక్ష్యం కావాలి.

**తెలంగాణ తల్లికి వందనాలు**

ఈ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ సాధన కోసం పోరాడిన అమరవీరులందరికీ ఘన నివాళులు అర్పిస్తూ, ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం..తెలంగాణ తల్లి ఆశీస్సులతో రాష్ట్రం మరింత సుభిక్షంగా, సుసంపన్నంగా ఎదగాలని కోరుకున్నారు.

## తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక

- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకులు
- గ్రామ సర్పంచ్ నవీన్ కుమార్,ఉప సర్పంచ్ బ్యాగరి రాజు




**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండల కేంద్రంలో గ్రామపంచాయతీలో తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచ్ నవీన్ కుమార్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా నవీన్ కుమార్ ఉప సర్పంచ్ బ్యాగరి రాజు మాట్లాడుతూ..జూన్ 2 తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే మహోన్నతమైన రోజు. ఎన్నో దశాబ్దాల కల, లక్షలాది మంది ప్రజల ఆకాంక్ష, వేలాది మంది ఉద్యమకారుల పోరాట ఫలితంగా 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించింది.ఈ రోజు కేవలం ఒక రాష్ట్ర ఏర్పాటు రోజు మాత్రమే కాదు, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమానం, స్వీయ పాలన సాధించిన విజయ దినం అని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ రమేష్, వార్డ్ మెంబర్లు,గ్రామ పెద్దలు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మోమిన్ పేట్ లో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మోమిన్‌పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మోమిన్‌పేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ బావోజీ రామచంద్ర రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, సహకార రంగం బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ శేఖర్, వైస్ చైర్మన్ జయమ్మ, డైరెక్టర్లు బుచ్చిరెడ్డి,అంజిరెడ్డి, బాబీ రెడ్డి, సామెల్, సిబ్బంది రవి, రమేష్ తదితరులు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమం దేశభక్తి నినాదాలు,తెలంగాణ గీతాలతో ఉత్సాహభరితంగా సాగింది.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల న్యాయస్థానం దగ్గర న్యాయస్థానం జడ్జి జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను కొనియాడి, వారి ఘనంగా నివాపించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు.అలాగే మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలో సర్పంచ్ గంధాలి రవి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. సందర్భంగా గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం కోసం వేలాది మంది విద్యార్థులు, యువకులు, రైతులు, పోరాటం చేశారని అమరవీరుల అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని అన్నారు. ఇందులో ప్రతి ఉద్యమకారుడి చెమట చుక్క ప్రతి అమరవీరుడి రక్తము బొట్టుతో సాధించుకున్న గడ్డ తెలంగాణని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి తెలంగాణ వాదుల బాధ్యత అని గుర్తు చేశారు. సందర్భంగా పలు కార్యాలయం దినోత్సవం జెండా ఆవిష్కరణ పోలీస్ స్టేషన్లో,అల్లాదుర్గం సబ్ ఇన్స్పెక్టర్ సీఐ కార్యాలయం, మండల కార్యాలయం,తాసిల్దార్ కార్యాలయం, పలు గ్రామ సర్పంచులు కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం వేడుకల్లో జెండా ఆవిష్కరణ సిఐ రేణుక రెడ్డి, ఎస్ఐ శంకర్,తాసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో ఇన్చార్జి చంద్రశేఖర్,గొల్ల కుంట తండా సర్పంచ్ మన్యా నాయక్,పలు గ్రామాల సీనియర్ నాయకులు జండా ఆవిష్కరణ జరిపారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



- అమరవీరుల త్యాగాల ఫలితం తెలంగాణ
- నా తెలంగాణ కోటి రత్నల వీణ

**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** చౌడాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను కొనియాడి, వారి ఘనంగా నివాపించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. సందర్భంగా గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ నవీన్, తాసిల్దార్ కార్యాలయంలో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కార్యాలయంలో సోమలింగం, విద్య అధికారి కార్యాలయం ముందు ఎంపీడీవో రాంచందర్, మండల వ్యవసాయ కార్యాలయం ముందు పరిమళ,అంగన్వాడి కేంద్రం ముందు కల్పన, పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం కోసం వేలాది మంది విద్యార్థులు, యువకులు, రైతులు, పోరాటం చేశారని అమరవీరుల అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని అన్నారు. ఇందులో ప్రతి ఉద్యమకారుడి చెమట చుక్క ప్రతి అమరవీరుడి రక్తము బొట్టుతో సాధించుకున్న గడ్డ తెలంగాణని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి తెలంగాణ వాదుల బాధ్యత అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పోలీస్ అధికారులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

- శత శాతం లక్ష్యంగా ప్రణాళికలు
- గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సుచ్చరిత






**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కొహీర్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బిలాల్ పూర్ లో తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.ఆ సందర్భంగా పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన 8 మంది విద్యార్థులను పూల మాల శాలువలతో ఘనంగా సన్మానించారు.తదనంతరం బడి బాట గురించి గ్రామ సభలో వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వర్ణకళ, ఆపీసీ చైర్మన్ ఫాతిమా, గ్రామ పెద్దలు పాల్గొని ఉత్తమ ఫలితాలు సాదించుటకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు సుచ్చరితని ఉపాధ్యాయులను ప్రశంసించారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు ప్రకాష్ రావు,సుధాకర్ రావ్, ర్సిములు,అబేద్ అలీ,జహంగీర్,మహిళ ఉపాధ్యాయులు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం



**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కోటగిరి మండలంలోని ఎత్తొండ గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను సర్పంచ్ మటపతి శ్వేత సూర్యకాంత్ మండల,గ్రామ అధికారులతో పాటుగా స్థానిక నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేయించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారు.

## అగ్ని వీరుకు ఎంపికైన మండల వాసి

**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** అల్లాదుర్గం మండల పరిధిలోని ముస్లాపూర్ గ్రామానికి చెందిన గణేష్ భారత సైన్యంలో అగ్ని వీర్ కు ఎంపికయ్యారు. దేశానికి సేవ చేయడానికి అగ్ని వీర్ ఎంపిక కావడం పట్ల, గణేష్ తల్లిదండ్రులు గ్రామస్తులు, ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గడి పెద్దాపూర్ వాలీబాల్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ ను ఘనంగా సన్మానించారు. కటోర శ్రమ ,పట్టుదలతో ఈ ఘనత సాధించిన గణేష్ను అభినందిస్తూ దేశ సేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పెద్దలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.





# కంగ్టిలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గ్రామ గ్రామాన రెపరెపలాడిన మువ్వన్నెల జెండా**

**కంగ్టి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంతో పాటు పరిసన గ్రామాలైన ముర్కుంజాల్, సుక్కల్తీర్థ్,సిద్ధహంగిర్గ,తదితర గ్రామాల్లో అధికారులు నాయకులు అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర 12 వ అవతరణ దినోత్సవం ను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు అధికారులు మాట్లాడుతూ..రాష్ట్ర అవతరణ తరువాత సాధించిన విజయాలు గుర్తుచేశారు అదేవిధంగా రాష్ట్ర సాధనలో ఎంతో మంది అసువులు బాసిన విషయాన్ని గుర్తుచేశారు. అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధిలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.అమర వీరులకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొంకే గణపతి మెంబర్లు నందాల్ మోగులప్ప గంపలి రాజు,రఘు గొండ,నాగప్ప, సంగ్రాం రాములు వివిధ శాఖల అధికారులు రాజకీయ నాయకులు యువకులు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



**వాజేడు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ములుగు జువే వాజేడు మండల పరిధిలోని అయ్యవారిపేట గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో అయ్యవారిపేట సర్పంచ్ మడకం బెనిని జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సర్వేశ్వరరావు,కార్యదర్శి జీవనజ్యోతి, బాలరాజు రాము,గోగు నరసింహారావు, కీసరి ప్రసాద్ రమాదేవి, సల్లూరి సతీష్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం కోటగిరి, పోతంగల్ మండలాలలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎమ్మార్వో,ఎంపీడీవో,పోలీస్ స్టేషన్,గ్రామ పంచాయతీలతో పాటుగా ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాలలో నందు అలాగే ఆయా పార్టీ దిమ్మెల వద్ద సంబంధిత ప్రతి నిధులు జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర విశిష్టతను చాటారు.ఈ వేడుకలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు,ఆయా పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మోమిన్‌పేట్ మండల కేంద్రంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ**




**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మోమిన్‌పేట్ మండల కేంద్రంలో మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రజాప్రతినిధుల కార్యాలయాలు తెలంగాణ సంబరాలతో కళకళలాడాయి. అధికారులు, సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.మండల అభివృద్ధి కార్యాలయ (ఎంపీడీఓ) ఆవరణలో ఎంపీడీఓ సృజన సాహిత్య జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సాధించిన ప్రగతి, అభివృద్ధి కార్యక్రమాలను ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు.అలాగే తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్ జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. మండలంలోని ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి మరింత కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. మండల కేంద్రం మొత్తం తెలంగాణ సంబరాలతో పండుగ వాతావరణాన్ని తలపించింది.

# ధాన్యాన్ని రైస్ మిల్లుకు వెంటనే తరలించాలి

**మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యాన్ని తూకం వేసినప్పటికీ బస్తాలను రైస్ మిల్లులకు తరలించడంలో ఆలస్యం జరుగుతున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లారు.దీంతో మంత్రి మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కు ఫోన్ ద్వారా వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించినట్లు అల్లాదుర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేషారెడ్డి,బలరాం,జైపాల్,సురేష్ సెట్, సీనియర్ నాయకులు తదితరులు తెలిపారు.



# కేసారంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతన కమిటీల ఏర్పాటు





- గ్రామ స్థాయి నుంచి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం
- మండల అధ్యక్షుడు మన్నే శంకర్ యాదవ్

**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాల కమిటీలను ఘనంగా ఏర్పాటు చేశారు. పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో ఈ కమిటీలను నియమించినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా డప్పు ఆనందం, ఉపాధ్యక్షులుగా లాయక్ అలీ, రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా గుజ్జరి మహిపాల్, కార్యదర్శులుగా డప్పు నర్సింలు, గుజ్జరి అశోక్, మల్లేశం, సహాయ కార్యదర్శులుగా సురేందర్, విజయ్ కుమార్, వెంకటేష్, శ్రీకాంత్లను ఎన్నుకున్నారు.అలాగే పార్టీ అనుబంధ విభాగాల కమిటీలను కూడా ఏర్పాటు చేశారు. బీసీ సెల్ అధ్యక్షుడిగా అబ్బెంగి సురేష్, ఉపాధ్యక్షుడిగా శివానంద్, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా దావల్జి ఖలీల్, ఉపాధ్యక్షుడిగా ఫయాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పీ.సుదర్శన్, ఉపాధ్యక్షుడిగా శాంసన్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కద్చర్ల శ్రీకాంత్, డప్పు.సుకుమార్, కిసాన్ సెల్ అధ్యక్షుడిగా డప్పు మాణయ్య, మహిళా కమిటీ అధ్యక్షులుగా లక్ష్మీగారి కవిత, సత్యమ్మలను నియమించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నే శంకర్ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు చంద్రయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి సుభాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు కట్టుబడి ఉందన్నారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయడంతో పాటు ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను చేరవేయడంలో కొత్త కమిటీలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.పార్టీ బలోపేతం, సామాజిక న్యాయం, యువతకు ప్రాధాన్యత, రైతుల సంక్షేమం, మహిళా సాధికారత లక్ష్యాలతో ఈ కమిటీలు పనిచేయనున్నాయని తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజల మధ్య ఉండి సేవలందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన ప్రతినిధులు, మహిళా నాయకులు, గ్రామ పెద్దలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



Printed, Published, Edited & Owned by **Rathod Vinod Kumar**, Printed At Falcon Printing Press, **SNEHITHA PUBLICATIONS** #1-2-201,Shop No 2, Khan Street, Zaheerabad Town,Sangareddy Dist: Pin :502220, State :Telangana, Published at SNEHITHA PUBLICATIONS #1-2-201,Shop No 2, Khan Street, Zaheerabad, 502220, Dist: Sangareddy, T.S., Editor: **Rathod Vinod kumar**, RNI. No. APTEL/2009/29308, Cell: 9550021491,8341021491Mail :expresstelugudaily@gmail.com